RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 16 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 400 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

ఢిల్లీలో సీజేపీ నిరసన..

## అడ్డుకోలేమన్న హైకోర్టు



- ఎన్నికల అవకతవకల ఆరోపణలపై సీజేపీ నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతి
- కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనను నిలువరించాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- సీజేపీ ఆందోళనలో పాల్గొననున్న ఆమ్ ఆద్మీ పార్టీ
- ఇండియా కూటమి సైతం ఇదే అంశంపై పోరాటం



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే

## ఉపేక్షించబోం

- యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ సీఈపై సస్పెన్షన్ వేటు
- ఇన్‌ఛార్జులుగా ఐదుగురు ఐఏఎస్‌ల నియామకం
- యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం సీఈ సురేశ్ నాయక్‌పై సస్పెన్షన్ వేటు
- నిర్లక్ష్యంగా వ్యవహరించారని సీఈని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు
- విద్యుత్ అంతరాయాలపై సీఎం ఆగ్రహం

## యాసంగిలో వరి పంట వేయొద్దు

తాగు, సాగునీటితో పాటు విద్యుత్ సమస్య ఎదుర్కోబోతున్నాం

ఎల్‌నినో పరిస్థితులకు అంతా సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన



- రాబోయే రోజుల్లో గడ్డు పరిస్థితులు తప్పవని హెచ్చరిక
- ఎల్‌నినో పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై సీఎం రేవంత్ రెడ్డి చర్చ
- అక్టోబర్‌లో ఈ స్థాయి విద్యుత్ వినియోగం చరిత్రలో ఎప్పుడూ లేదు
- మార్కెట్‌లో విద్యుత్ ఏ ధరకు దొరికినా కొనేందుకు ప్రయత్నిస్తున్నాం
- ఎల్‌నినో కష్ట కాలంలో రాష్ట్రాలను కేంద్రం ఆదుకోవాలి
- కేంద్ర- రాష్ట్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్ర నిధుల వాటా పెంచాలి

హైదరాబాద్

ఎల్‌నినో విపత్తు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలను వణికిస్తోందన్న సీఎం రేవంత్ రెడ్డి శాస్త్రవేత్తలు ఊహించినట్లుగానే పరిస్థితులు చేయిదాటి పోయేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నీరు, విద్యుత్ కొరతను తీవ్రంగా ఎదుర్కోబోతున్నామని హెచ్చరించారు. అక్టోబర్‌లో ఈ స్థాయి విద్యుత్ వినియోగం చరిత్రలో ఎప్పుడూ లేదని, మార్కెట్‌లో విద్యుత్ ఏ ధరకు దొరికినా కొనేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కేంద్రం నుంచి ఎలాంటి సహాయం పొందాలనే అంశంపై చర్చించామని, గతేడాది ఈ సమయానికి 400 టీఎంసీలకు పైగా అందుబాటులో ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది అన్ని రిజర్వాయర్లలో కలిపి 209 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఎప్పుడు కరవు వచ్చినా ఈ దేశాన్ని ఆదుకున్నది రైతులు మాత్రమే అని కొనియాడారు. అందుబాటులో ఉన్న నీటినే పొదుపుగా వాడుకోవాలని, నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని యాసంగి పంటలు తగ్గించుకోవాలని, ఈ సీజన్‌లో పంటలు పండించటాన్ని వాయిదా వేసుకోవాలని, పెద్ద మనసు చేసుకుని యాసంగిలో వరి పంట వేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వాడుకోవాల్సిన - మిగతా3లో

### 'సర్' వివాదం.. 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 'స్పెషల్ సమ్మరీ రివిజన్'

- తెలుగు రాష్ట్రాలకు త్వరలో ప్రకటన
- ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై తీవ్ర వివాదం
- 17 రాష్ట్రాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు ఈసీ ఆదేశం
- 2027 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం
- ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు తర్వాత షెడ్యూల్ ప్రకటన

కాంగ్రెస్, బీజేపీ

## భారీ స్కెచ్!



- త్వరలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.
- మొత్తం 77 మందిని ఇన్‌చార్జ్‌లుగా నియమించి క్షేత్రస్థాయిలో గట్టి పట్టు సాధించేందుకు ప్రణాళిక రచించింది
- ఎమ్మెల్యేలు లేని చోట ఎంపీలు, ఎమ్మెల్సీలకు పగ్గాలు
- రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను బీజేపీ వేగవంతం చేసింది
- ఇందులో భాగంగా పార్టీ రాష్ట్ర నాయకత్వం అభ్యర్థుల ఎంపిక కోసం ప్రత్యేకంగా రెండు కమిటీలను రంగంలోకి దించింది.

హైదరాబాద్

తెలంగాణలో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమవుతోంది. త్వరలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రభుత్వ పనితీరుకు పట్టభద్రుల తీర్పును మద్దతుగా మలచుకోవడంతో పాటు, రాబోయే రోజుల్లో రాజకీయ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకత్వం పావులు కదుపుతోంది. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ తో పాటు నల్గొండ- వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను ఎలాగైనా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. ఈ ఉద్దేశంతో పార్టీ యంత్రాంగాన్ని - మిగతా3లో



### లక్ష్యం నెరవేరింది.. నక్సలిజం ముగిసింది

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ఆయుధాలను త్యజించి జనజీవన ప్రవంతిలో కలిసిన వాళ్లు తమ జీవితాన్ని పునర్నిర్మించుకోవాలి
- ఒకప్పుడు తుపాకీ మోతలు, బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన బస్తర్ ప్రాంతంలో శాంతి పవనాలు వీచాయి
- దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడం మాత్రమే సరిపోదు
- ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది

### దేశంలో 4 కొత్త రైళ్లు, 3 పొడిగింపులు.. 12 కొత్త హాల్టులు



- దేశవ్యాప్తంగా 4 కొత్త రైలు సర్వీసులకు రైల్వే బోర్డు ఆమోదం
- ప్రయాణికుల సౌలభ్యం కోసం 3 రైళ్లను పొడిగించాలని నిర్ణయం
- మరో 12 ముఖ్యమైన రైళ్లకు కొత్తగా హాల్టింగ్ స్టేషన్ల ఏర్పాటు
- త్వరలో తేదీలను ప్రకటించనున్న సంబంధిత రైల్వే జోన్లు



కరెంట్ కోతలు..

## అధికారులపై నెపమా రేవంత్?

- బొగ్గు నిల్వలు సమృద్ధిగా ఏర్పాటు చేసుకోకపోవడం, విద్యుత్ రంగంపై సకాలంలో సమీక్షలు నిర్వహించకపోవడం వల్లే కరెంట్ కోతల పరిస్థితి ఏర్పడింది
- ప్రభుత్వం చేసిన తప్పులకు అధికారులను బాధ్యులను చేస్తూ సీఎం, మంత్రులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

## మనం చేసి చూపిద్దాం

- ఏషియన్ గేమ్స్ హీరోలకు ప్రధాని మోదీ కొత్త నినాదం
- ఆసియా క్రీడల పతక విజేతలతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక భేటీ
- క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన ప్రధానమంత్రి
- భారత్‌ను గ్లోబల్ స్పోర్టింగ్ పవర్‌హౌస్‌గా మారుస్తామని ఉద్ఘాటన
- క్రీడా మౌలిక వసతుల ఆధునికీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం
- మహిళల హాకీ, క్రికెట్, కబడ్డీ జట్ల చారిత్రక విజయాలపై ప్రశంసలు



మహాన్ న్యూస్

# దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్: 15** అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మ స్టేడియం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, దసరా వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచన కార్యక్రమం లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, సభ్యులు, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీహరి సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల కోసం జరుగుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం పరిశీలించారు. రావణ దహనం కోసం సిద్ధం చేస్తున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మతో పాటు బాణసంచా కాల్చేందుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

గత ముప్పై ఏళ్లుగా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో ఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భారీ రావణాసురుడి బొమ్మ దహనం, పెద్ద ఎత్తున బాణసంచా ప్రదర్శనతో పాటు ప్రముఖ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా స్టేడియంతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జగ్గారెడ్డి సూచించారు. ముళ్లకంపలను తొలగించి, చెత్తాచెదారం లేకుండా మైదానాన్ని శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి, ఉత్సవ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బెస్త నగేష్, సభ్యులు, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు



## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :15-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి అన్నారు. ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా గ్రామంలో బజరంగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దమ్మ తల్లిని గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చించాల గ్రామంలో ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్నికి కృషి చేస్తానని చెప్పారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే ను , నాయకులను ,నిర్వాహకులు ఘనంగా సన్మానించి,అమ్మవారి ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాపే వార్ కిష్టయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సర్వేశ్, తరోడ సర్పంచ్ అరిపోద్దిన్, వెంకటాపూర్ సర్పంచ్ శ్రావణి శేఖర్, చించాల మాజీ సర్పంచ్ ఉమా సత్యనారాయణ, ఉప సర్పంచ్ సాయినాథ్ గౌడ్, నాయకులు విట్టల్ కాంబ్లే, వంశీ, అంజయ్య, చింటు, ముత్తన్న,శివరాం, పెద్ద సాయిలు, సత్యనారాయణ, లక్ష్మీకాంత్,ఈరన్న, తదితరులు, పాల్గొన్నారు.

## రావు బాల సరస్వతి దేవి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

రావు బాల సరస్వతి దేవి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 29 ఆగస్టు 1928 రోజున మరణము 15 అక్టోబర్ 20 25 రోజున పాత తరం తెలుగు సినిమా నటి దీప గాయని లలిత సంగీత సామ్రాజ్యగా బాల సరస్వతి దేవి ప్రసిద్ధి పొందినది ఆకాశవాణి సంగీత కార్యక్రమాలలో హామీ కంఠం తెలుగువారికి సుపరిచితం సినిమాలలో నేపద్య గాయనిగా ఆమె తెలుగు వారికి ఎంతో ప్రీతిపాత్రురాలు మధురమైన కంఠస్వరం బాల సరస్వతి దేవిది 6 ఏటా ప్రారంభమైన ఆమె గాత్ర మాధుర్యం కూడా తగ్గలేదు నిత్య నూతన మాధుర్యం నిలుపుకుంటూనే కొనసాగింది జననము 29 ఆగస్టు 1928 రోజున వెంకటగిరి మద్రాస్ ప్రాంతం బ్రిటిష్ ఇండియా ఎప్పుడు ఆంధ్ర ప్రదేశ్ 15 అక్టోబర్ 20 25 వయసు 97 సంవత్సరములు మరణ స్థలం హైదరాబాద్ వృత్తి నేటి నేపథ్యగాయని పురస్కారాలు రామినేని ఫౌండేషన్ అవార్డు మీ పద్యం రావు బాల సరస్వతి దేవి జన్మ స్థలం మద్రాసు అక్కడ పార్థసారథి విశాలాక్షి దంపతులకు 29 28 రోజున జన్మించినది వీరి తాతయ్య మద్రాస్ హైకోర్టులో న్యాయవాద వృత్తి చేసేవారు ఈవిడ ఎక్కువ చదువుకోలేదు గుంటూరులో వీరికి రత్న మహల్ అని సినిమా థియేటర్ ఉండేది దాంతో వీరు తాతగారు తప్ప 1934లో వీరి కుటుంబం గుంటూరుకు తరలివచ్చింది విశేషాలు ఈమె గుంటూరు అలత్తూర్ సుబ్బయ్య వద్ద శాస్త్రీయ సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించింది ఖేల్కర్ వసంత దేశాల వద్ద హిందూస్తాని సంగీతం నేర్చుకుని వద్ద వీణ డానియల్ వద్ద పియానో వాయిద్యాలతో తరఫున ఈమె హెచ్ఎంవి కంపెనీ ద్వారా నమస్తే నా ప్రాణనాథ ఆకలి సహించగలరు పరమ పురుష పరందామ మొదలైన పాటలతో సోలో రికార్డు ఇచ్చింది ఈమె అసలు పేరు సరస్వతి దేవి 67 అతి చిన్న వయసులో పాటలు పాడటం మూలాన కే సుబ్రహ్మణ్యం అనే ప్రముఖ వ్యక్తి ఏమను బాలసరస్వతి అని పిలిచేవాడు అప్పటినుండి ఈమె పేరు బాల సరస్వతిగా స్థిరపడింది ఈమె సి పుల్లయ్య దర్శకత్వంలో సతీ అనసూయ ధ్రువ విజయం అనే చిన్న పిల్లలు నటించిన సినిమాలో గంగపాత్ర ధరించడం ద్వారా శనివారంలో ప్రవేశించింది 1944లో కోలంక జమీందారికి చెందిన రాజారావు కృష్ణ మహిమ పతి సూర్యారావు బహదూర్ ను పెళ్లి చేసుకొని సినిమాలను నటించడం తగ్గించిన బాల సరస్వతి 1950 దర్శకం మధ్య వరకు తీపద్యగాయనిగా మాత్రం కొనసాగింది రావు బాల సరస్వతి దేవి వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ 97 సంవత్సరాల వయసులో హైదరాబాద్ మణికొండలోని తన స్వగృహంలో 15 అక్టోబర్ 2025 రోజున మరణించింది ఈరోజు ఫీవర్ వర్ధంతి సందర్భంగా వీరికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్స్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తాంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపర్గానియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి




## మంచినీటి సమస్య రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్

**మహాన్ న్యూస్, సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో నీటి సమస్య తీవ్రం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇప్పటికే పలు పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు మంచినీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్‌ను గొల్లపల్లి జయరాజు కోరారు.



## ప్రకృతి ఆరాధనకు ప్రతీక బతుకమ్మ పండుగ -- ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, ఐఎఎస్.






**తెలంగాణ మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్.** సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధిస్తూ, మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే గొప్ప వేడుక అని ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మెప్మా, అడల్ట్ ఎడ్యుకేషన్ తదితర శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి పాల్గొని పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. మహిళలకు ఎంతో ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతోందని అన్నారు. మహిళలంతా ఒకచోట చేరి తొమ్మిది రోజులపాటు ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రకృతిని గౌరవిస్తూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శాంతిశ్రీ, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి అనిత, వైద్య ఆరోగ్య శాఖ, మెప్మా, రెవెన్యూ తదితర శాఖలకు చెందిన మహిళా అధికారులు, సిడిపిఒలు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

## విద్యుత్ సమస్యలపై నిరసన ర్యాలీలో దేశ్ పాండేలి

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్: 15** సంగారెడ్డి జిల్లా పట్టణంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ సమస్యలపై నిరసన ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌ! శ్రీ! రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే గారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బస్వా లక్ష్మీనారాయణ గారు కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి గారు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి గారు మాణిక్యరావు రాజశేఖర్ రెడ్డి జగన్ క్లోజింగ్ యాదవ్ వెంకట నరసింహారెడ్డి అప్రమాది ఎల్లయ్య భూమయ్య రవిశంకర్ పవన్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మహేందర్ రెడ్డి కుమార్తె ఉన్నత చదువుల బాధ్యత నాది

కూతురి పేరుపై పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్.. ఎంపీ రఘునందన్‌రావు హామీ



**మహాన్ న్యూస్,దుబ్బాక, అక్టోబరు 15:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు సత్తు మహేందర్‌రెడ్డి కుటుంబానికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు అండగా నిలిచారు.గురువారం నిర్వహించిన మహేందర్‌రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను,తన సోదరుడు బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు సత్తు తిరుమల రెడ్డిని పరామర్శించి ఓదార్చారు.మహేందర్‌రెడ్డి పిల్లల ఉన్నత చదువుల బాధ్యతను తాను తీసుకుంటానని ఎంపీ హామీ ఇచ్చారు. ఆయన కుమార్తె పేరుపై పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు, ఇందుకు సంబంధించిన బాండ్‌ను రెండు రోజుల్లో అందజేస్తానని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.మహేందర్‌రెడ్డి కుటుంబానికి అండగా నిలిచేందుకు ఎంపీ ముందుకు రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేష్ గౌడ్,బీజేపీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర నాథ్ పాండే గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్




ఈరోజు మహేంద్ర నాథ్ పాండే జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 15 అక్టోబర్ 1957 రోజున జన్మించినాడు భారతదేశానికి చెందిన రాజకీయ నాయకుడు , 7 జూలై 2021 నుండి కేంద్ర భారీ పరిశ్రమ శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తున్నాడు కేంద్ర భారీ పరిశ్రమ శాఖ మంత్రి అధికారంలో ఉన్న వ్యక్తి అధికార ప్రారంభం, 7 జూలై 2021 నుండి కేంద్ర నైపుణ్యాభివృద్ధి సమరంభ శాఖ మంత్రి పదవి కాలం 31 మే 2019 నుండి, 7 జూలై 2021 వరకు వ్యక్తిగత వివరాలు 15 అక్టోబర్ 1957 రోజున ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జన్మించినాడు ప్రస్తుత వయసు 69 సంవత్సరములు రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి ప్రతిమ పాండే తొలినాళ్ల జీవితం పాండే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని పకాన్పూర్ గ్రామంలో సుధాకర్ పాండే చంద్రావతి పాండే దంపతులకు ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి జర్నలిజం లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఆ తరువాత పిహెచ్డి పట్టాలు పొందినాడు వ్యక్తిగత జీవితం, 8 ఫిబ్రవరి 1985 రోజున ప్రతిమ పాండేని వివాహం చేసుకున్నాడు వీరికి ఒక కుమార్తె రాజకీయ జీవితం దేశంలో ఎమర్జెన్సీ సమయంలో పాండే ఐదు నెలలు జైలులో ఉన్నాడు 978 రాష్ట్రీయ స్వయంసేవ సంగులో చేరినాడు 1991లో పాండే మొదటిసారి ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు 1996లో రెండవసారి ఎన్నికైనప్పుడు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రిగా ఉన్నాడు 2014లో చందౌలి నియోజకవర్గం నుండి మొదటిసారి పార్లమెంటు ఎన్నికయ్యారు 31 మే 2019 నుండి పాండే కేంద్ర నైపుణ్యాభివృద్ధి సమరంభ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడు ఆ తరువాత , 7 జూలై 2021 నుండి ఇతను కేంద్ర భారీ పరిశ్రమ శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తున్నాడు ఈరోజు మహేంద్ర నాథ్ పాండే గారి జన్మదినం సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారు శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధులు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

మహాన్ న్యూస్

# ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంత్ సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 15 అక్టోబర్ 1931 రోజున మరణము 27 జూలై 2015 రోజున పూర్తి పేరు అవుల్ ఫకీర్ జైనులుద్దీన్ అబ్దుల్ కలాం భారత దేశపు మాజీ రాష్ట్రపతి మరియు శాస్త్రవేత్త 11వ రాష్ట్రపతి కృపని శాస్త్రవేత్త 94 లోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు తిరుచునాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించిన చెన్నైలోని మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందినాడు 11వ రాష్ట్రపతి పదవీకాలం 25 జూలై 2002 నుండి 24 వరకు వ్యక్తిగత వివరాలు జననం 15 అక్టోబర్ 1931 ధనుష్కోటి రామేశ్వరం తమిళనాడు భారతదేశం మరణం 27 జూలై 2015 వయసు 83 సంవత్సరాలు మరణ స్థలము షిల్లాంగ్ మేఘాలయ భారతదేశ రాజకీయ పార్టీ ఏ పార్టీకి చెందదు జీవిత భాగస్వామి అవివాహితుడు పూర్వ విద్యార్థి సెయింట్ జోసెఫ్ కళాశాల తిరుచిరాపల్లి మద్రాస్ ఇనిస్టూట్ ఆఫ్ టెక్నాలజీ చెన్నై వృత్తి ప్రొఫెసర్ రచయిత శాస్త్రవేత్త మతం ఇస్లాం భారత రాష్ట్రపతి పదవీకి ముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో లో హీరో స్పేస్ ఇంజనీరింగ్ గా పని చేసినాడు భారత దేశ మ్యాన్ గా పేరుగాంచినరు కళా ముఖ్యంగా బాలిస్టిక్ చిపని ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషి చేసినాడు 1998లో భారతదేశం ప్రోగ్రాం అను పరీక్షలలో కీలకమైన సంస్థగత సాంకేతికత రాజకీయ పాత్ర పోషించినాడు 2002 రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతని అభ్యర్థిగా ప్రతిపాదించగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది ఆ ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సేకల్పై గెలిచినాడు కలాం తన పుస్తకం ఇండియా 20 20 లో నాటికి భారతదేశంలో ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికను సూచించినాడు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకున్నారు 2012లో ది హిస్టరీ ఛానల్ రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోర్న్ లో అతను రెండవ స్థానంలో ఎంపికయ్యారు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ షీలాంగులు ఉపన్యాసం ఇస్తున్నప్పుడు కలాం ఉప్పకూలిపోయాడు జూలై 27 2017 రోజున 83 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించినాడు తన స్వస్థలమైన రామేశ్వరంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమానికి జాతీయస్థాయి ప్రముఖులతో సహా ఇలాంటి మంది హాజరయ్యారు అక్కడ ఆయనను పూర్తి ప్రభుత్వం అంచనాలతో ఖననం చేసినారు బాల్యం విద్యాభ్యాసం అవుల్ ఫకీర్ జైనులుద్దీన్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఒక తమిళ ముస్లిం కుటుంబంలో 15 అక్టోబర్ 1931 రోజున జన్మించినాడు తండ్రి జైనులుద్దీన్ పడవ యజమాని తల్లి ఆశయమ్మ గృహిణి బీర కుటుంబం కావడంతో కుటుంబ అవసరాల కోసం కలాం చిన్న వయసులోనే పనిచేయడం ప్రారంభించారు పాఠశాల విద్య పూజ చేసిన తర్వాత తన తండ్రికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండడానికి వార్తాపత్రికలు పంపిణీ చేసేవారు పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పుడు నేర్చుకోవడానికి తపన పడేవాడు ఎక్కువ సమయం కష్టపడేవాడు రామనాథపురం స్క్వాడ్ మెట్రిషన్ స్కూల్లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక కళా తిరుచానపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో చేరి 1954లో భౌతిక శాస్త్రంలో పట్టా పొందినాడు అప్పట్లో ఈ కళాశాల మద్రాసులోవిద్యాలయం అనుబంధ సంస్థగా ఉండేది ఈ కోర్సుపై అతనికి కోర్సు పూర్తి అయ్యేవరకు మక్కువ కలగలేదు నాలుగు సంవత్సరాలు ఈ కోర్సు చదివినందుకు తర్వాత చింతించినాడు 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో చేరినాడు కళామ్ సీనియర్ తరగతి ప్రాజెక్టు పనిచేస్తుండగా పురోగతి లేకపోవడంతో డిన్ అసంతృప్తి చెంది ప్రాజెక్టు తదుపరి మూడు రోజుల్లో పూర్తి చేయకపోతే తన ఉపకార వేతనం రద్దు చేస్తాను అని బెదిరించినాడు ఇచ్చిన గడువులోపు కష్టపడి పని పూర్తి చేసి డీన్ ను ఆకట్టుకున్నాడు తర్వాత డీల్ కలాం నీకు తక్కువ ఇచ్చి ఎక్కువ వచ్చేది కలిగించినాను అన్నాడు నిర్వహిస్థానాల కొరకు జరిగిన ప్రవేశపరిచేలో తొమ్మిదో స్థానం పొ ంది యుద్ధ పైలట్ కావాలనే తన కలను సాకారం చేసుకునే అవకాశాన్ని తృటిలో కోల్పోయాడు జూలై 18 2002లో కళా 90% మించిన ఓట్లతో భారత రాష్ట్రపతిగా ఎన్నికై 25 జూలై ప్రమాణ స్వీకారం చేసినాడు ఆ పదవికి తమ అభ్యర్థిగా నిలబెట్టింది అప్పటి అధికార పక్షమైన జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్ డి ఏ కాగా ప్రధాన ప్రత్యక్షమైన కాంగ్రెస్ పార్టీ తమ మద్దతు తెలిపింది ఆ పోటీలో వామపక్షవాదులు బలపరిచిన 87 ఏళ్ల లక్ష్మీ సెంటర్ అతని ఏకైక ప్రత్యర్థిగా నిలిచింది ఆమె రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుభాష్ చంద్రబోస్ నాయకత్వం కింద పోరాడిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఐఎన్ఏ లో మహిళా విభాగానికి నేతృత్వం వహించింది కలాం ప్రజల రాష్ట్రపతిగా పేర్కొందినాడు లాభదాయక పదవులు చట్టంపై తీసుకుర నిర్ణయం తన పదవీకాలంలో తీసుకున్న అత్యంత క్లిష్టమైన నిర్ణయంగా ఆయన భావించినాడు తన పదవీకాలంలో 21 క్షమాభిక్ష అభ్యర్థనలో 20 అభ్యర్థులు నిర్ణయం తీసుకోకపోవడం పట్ల విమర్శలు ఎదుర్కొన్నాడు 2003 సెప్టెంబర్ లో చండీగఢ్లో జరిగిన ఒక ప్రస్తుతర కార్యక్రమంలో కలాం దేశ జనాభాను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి పౌర శృతి ఉండాలని ఆపడ్డాడు కలాం 2002 నుండి 207 వరకు భారత రాష్ట్రపతిగా తన సేవలను అందించిన వ్యక్తిగా పెరిగాడు ప్రజలు కూడా కలాంను ఆదరించినాడు భారతరత్న పొందిన రాష్ట్రపతులలో కళా మూడోవాడు 20 జూన్ 2007 తన పదవీకాలం పూర్తి చేయండి రెండోసారి రాష్ట్రపతి పదవి కోసం పోటీ చేయాలనుకున్నాడు కానీ చివరి క్షణాల్లో పదవి వద్ద నిర్ణయించుకున్నాడు మరణము రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయులు ఏపీజే అబ్దుల్ కలాం 27 జూలై 2017 సోమవారం సాయంత్రం సోమవారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం హఠాత్తుగా ప్రసంగం మధ్యలోనే కుప్పకూలిపోయాడు గుండెపోటుతో కుప్పకూ అబ్దుల్ కలాం ను స్థానిక బెతాన్ని ఆస్పత్రికి తరలించినాను అక్కడ ఐసీయూలో ఉండి చికిత్స అందించే ప్రయత్నం చేశారు అసలు గుండెపోటుతో చేరినట్లు పరిస్థితి విషమంగానే ఉన్నట్లు డాక్టర్లు ప్రకటించిన ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలాం కన్నుమూశాడు అప్పటికి వయసు 84 సంవత్సరములు స్మారక చిహ్నం




డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ స్మారకచనాన్ని కలం జ్ఞాపకార్థం తమిళనాడులోని రామేశ్వరం ద్వీప పట్టణంలోని వేయి కరంబు గ్రామంలో డిఆర్డిఓ నిర్మించింది దీనిని 2017 జూలైలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించినాడు కలాం పనిచేసిన రాకెట్లు చీపరుల ప్రతిరూపాలు ప్రదర్శనలు ఉన్నాయి ఈ నాయకుని జీవితాన్ని వివరించి వంతలాది చిత్రాలతో పాటు అతని జీవితం గురించి యాత్రిలకు పెయింటింగ్ తో కూడా ప్రదర్శించబడుతున్నాయి ప్రవేశ ద్వారం వద్ద కలం విగ్రహం ఉంది కూర్చుని నిలబడి ఉన్న పందెంలో కలాం గారి మరో రెండు చిన్న విగ్రహాలు ఉన్నవి జీవిత చరిత్రలు వింగ్స్ ఆఫ్ ఫైర్ ఎన్ ఆటోబయోగ్రఫీ ఆఫ్ ఏపీజే అబ్దుల్ కలాం ఏపీజే అబ్దుల్ కలాం అరుణ్ తివారి ఓరియంట్ లైన్మెన్ 1999 ఐఎస్బిఎన్, 81-7371-146-1 సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ ఏపీజే అబ్దుల్ కలాం గ్యాన్ పబ్లిషింగ్ హౌస్ 2003 ఐఎస్బిఎన్, 81-212-0807-6, ఏ టర్నల్ ఫిస్ట్ లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ డాక్టర్ అబుల్ ఫకీర్ జైనులుద్దీన్ అబ్దుల్ కలాం ఎస్ చంద్ర పెంటగాన్ పబ్లిషర్స్ 2002 ఎస్బిఎన్, 81-86830-55 ప్రెసిడెంట్ ఏపీజే అబ్దుల్ కలాం ఆర్కే పృథ్వీ హాన్మోల్ పబ్లికేషన్స్ 2002 ఐఎస్బిఎన్, 81-261-1344-8 ఏపీజే అబ్దుల్ కలాం ది బిజినరీ ఆఫ్ ఇండియా కి భూషణ్ జి కచ్యుర్ ఏపీహెచ్ పబ్లిషియన్ కార్పొరేషన్ 2002 ఎస్బిఎన్, 81-7648-380 ఈరోజు అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అబ్దుల్ కలాం ఆపో్క కరేంగే సారీ దునియా సలాం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

## డాక్టర్ రమణా సింగ్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్




Official portrait, 2019

Speaker of the Chhattisgarh Legislative Assembly

రమణ సింగ్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 15 అక్టోబర్ 1952 రోజున అతను గతంలో 2019 నుండి 2023 వరకు భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడుగా 2008 నుండి శాసనసభ నియోజకవర్గం నుండి చత్తీస్గఢ్ శాసనసభ సభ్యుడుగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు 2004 నుండి 2008 వరకు డోంగర్ గౌడ్ నుండి చత్తీస్గఢ్ శాసనసభ సభ్యుడిగా పని చేసినాడు అతను 2003 నుండి, 7 ఏడు డిసెంబర్ వరకు 17 డిసెంబర్ నుండి 2018 వరకు 15 సంవత్సరాల పాటు ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రిగా మూడు పర్యాయాలు రెండవ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పాటు పనిచేసినాడు 1999 నుండి 2003 వరకు వాజ్పేయి క్యాబినెట్లో వాణిజ్యం పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా 1999 నుండి 2004 వరకు 20093 నుండి 20098 వరకు కువర్ధ నుండి మధ్యప్రదేశ్ శాసనసభ సభ్యుడిగా పని చేసినాడు అతను 2019 నుండి 2023 వరకు భారతీయ జనతా పార్టీ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడుగా పని చేసినాడు వ్యక్తిగత వివరాలు 15 అక్టోబర్ 1952 రోజున ఖవార్ధ చత్తీస్గడ్ రాష్ట్రం భారతదేశంలో పుట్టినాడు ప్రస్తుతం వయసు 74 సంవత్సరములు రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి వీణ సింగ్ సంతానం ఇద్దరు అభిషేక్ సింగ్ తో సహా చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి పదవి కాలం, 7 డిసెంబర్ 2003 నుండి 17 డిసెంబర్ 2018 వరకు వ్యక్తిగత వివరాలు 15 అక్టోబర్ 1952 రోజున ఖవార్ధ చతుర్ధి గారి రాష్ట్రం భారతదేశంలో 74 సంవత్సరములు రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి మీనా సింగ్ సంతానం ఇద్దరూ మొత్తం హిందూ అతను ప్రస్తుతం 2023 డిసెంబర్ 10 నుండి చత్తీస్గఢ్ శాసనసభ స్పీకర్గా పనిచేస్తున్నాడు గతంలో అతను 1999 నుండి 2003 వరకు వాజ్పేయి క్యాబినెట్లో వాణిజ్యం పరిశ్రమ శాఖ సహాయ మంత్రిగా పనిచేసినడు మధ్యప్రదేశ్ నుండి ఛత్తీస్గడ్ రాష్ట్రం విడిపోయే ముందు అతను 19 నుండి 98 వరకు కవర్త నుండి మధ్యప్రదేశ్ శాసనసభ్యుడిగా పని చేసినాడు బాల్యం రమణ సింగ్ 15 అక్టోబర్ 1952 రోజున మధ్యప్రదేశ్లో వీరభద్ర శంకర సింగ్ దంపతులకు జన్మించినాడు అతను 1975లో రాయిపూర్ లోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల నుండి తన బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసిన్ సర్జరీ బిఏఎంఎస్ పూర్తి చేసినాడు రాజకీయ ప్రస్థానం వైద్యుడిగా ఉన్నప్పుడే ఆర్ఎస్ఎస్తో అనుబంధం కొనసాగించిన రమణ సింగ్ రాజకీయాలలో ప్రవేశించి భారతీయ జనసంఘాలు చేరి నేటి సెవెంటీ సిక్స్ నుండి 97 లో ఆ పార్టీ కవర్త శాఖ అధ్యక్షుడిగా నియమితులైనారు 1983లో కవర్త పురపాలక సంఘం కౌన్సిలర్గా ఎన్నికయ్యాడు నైటీ నుండి 1993లో మధ్యప్రదేశ్ శాసనసభ సభ్యుడిగా విజయం సాధించినాడు 1999లో రాజనంద గౌడ్ లోక్సభ నియోజకవర్గ నుండి 13వ లోక్సభకు విజయం సాధించి అటల్ బిహారీ వాజ్పేయి మంత్రివర్గంలో వాణిజ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా పనిచేసినడు చత్తిస్గఢ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అయినాక రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అయినాడు 2003లో పార్టీని విజయపతంలో నడిపించి ముఖ్య మంత్రి పదవి రేసులో ఉన్న దిలీప్ సింగ్ దేవుని అవినీతి కేసులో ఇరుకోవడంతో ఇతనికి అవకాశం లభించింది 25 లో నక్సలైట్లు సంస్థలను నిషేధించడంతో పాటు కాంగ్రెస్ నేత మహేంద్ర కర్మ ప్రారంభించిన సల్వాజోడుకు బహిరంగంగా మద్దతు ప్రకటించినడు 2008 శాసనసభ ఎన్నికల్లోను 2013 శాసనసభ ఎన్నికల్లో గెలిచి వరుసగా మూడుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించినాడు ఈరోజు రమణ సింగ్ గారి జన్మదిన సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు యువ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్స్ కి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## బండారి లేఅవుట్ డివిజన్ రాజీవ్ గృహకల్ప వద్ద డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి విగ్రహ విష్కరణ.



**మహాను న్యూస్ అక్టోబర్ 15 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బండారి లేఔట్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప వద్ద భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న మిస్సైల్ న్యూస్ ఆప్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి విగ్రహావిష్కరణ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలాం గారు దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు ఆయన జీవితం ఆశయాలు యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, బండారి లేఅవుట్ డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, కే అమూర్తయ్య కమిటీ నిర్వాహకులు రామచంద్రనాయక, మైనుద్దీన్ రఫీన్, సరిత లక్ష్మణ్ ప్రభాకర్ రెడ్డి అబ్దుల్లా నయాబ్ బాల్రాజ్ ప్రసాద్ గౌడ్ వెంకటేశ్వర గౌడ్ శ్యామ్ గౌడ్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు స్ట్రాండ్ బైబిల్ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జెపి కాలనీ డివిజన్ పరిధిలోని బతుకమ్మ ఘాట్ల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్......



**అక్టోబర్ 15 ఎం నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767**
సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: మెట్టు కుమార్ యాదవ్..... పటాన్చెరు నియోజకవర్గంలోని జెపి కాలనీ డివిజన్ పరిధిలో రానున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పలు కాలనీల్లోని బతుకమ్మ ఘాట్ల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను గురువారం పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా బండ్లగూడ భూపాల్ రెడ్డి కాలనీలోని దోషం చెరువు బతుకమ్మ ఘాట్, నేతాజీ నగర్ కాలనీలోని గడుదుల కుంట బతుకమ్మ ఘాట్, బాలాజీ నగర్ కాలనీ బతుకమ్మ ఘాట్, ఆల్విన్ కాలనీ బతుకమ్మ ఘాట్లను సందర్శించి అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. బతుకమ్మ ఘాట్ల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం, పరిసరాలను శుభ్రపరచడం, మైదానాలను చదును చేయడం వంటి పనులను వేగవంతం చేసేందుకు జేసీబీ యంత్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మహిళలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చోట్ల హైమాస్ట్ లైట్ల ఏర్పాటు సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. పనులు సక్రమంగా పూర్తయ్యేలా సంబంధిత సిబ్బందికి సూచనలు చేస్తూ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడబిడ్డలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో వేల సంఖ్యలో మహిళలు పాల్గొనే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల వద్ద పరిశుభ్రత, వెలుతురు, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఉత్సవాలకు ముందుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా, సంతోషకరమైన వాతావరణంలో జరిగేలా కృషి చేస్తున్నామని మెట్టు కుమార్ యాదవ్ గారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సా పవన్ గారు, +ఎవిజ సాఖీసా నవీన్ గారు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు... కలాం ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం



: మాద్రి పృథ్వీరాజ్ గారు. భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తన ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర కృషితో దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించారని పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధితో పాటు దేశ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్ గారు, అశోక్ గారు, శ్రీధర్ చారి గారు, పరమేష్ గారు, వెంకటేష్ గారు, ఆశమ్ గారు, కొండల్ గారు, శ్యామ్ గారు, షకీల్ గారు, రామ్మోహన్ గారు, వీరారెడ్డి గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వీ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# దుర్గావతి దేవి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

దుర్గావతి దేవి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 7 అక్టోబర్ 1907 మరణము 15 అక్టోబర్ 1999 దుర్గా బాబీగా ప్రసిద్ధి చెందిన ఒక భారతీయ విప్లవకారిణి మరియు స్వాతంత్ర సమరయోధురాలు పాలక బ్రిటిష్ రాజ్కు వ్యతిరేకంగా జరిగిన సాయిధ విప్లవంలో చెరుకుగా పాల్గొన్న కొద్దిమంది మహిళ విప్లవకారులలో ఆమె ఒకరు జాన్ పి సాండర్స్ హత్య తర్వాత భగత్ సింగ్ మారువేషంలో తప్పించుకున్న రైలు ప్రయాణంలో ఆయనతో పాటు వెళ్లినందుకు ఆమె బాగా ప్రసిద్ధి చెందినారు. ఆమె హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అండ్ అసోసియేషన్ హెచ్ ఎస్ ఆర్ ఏ సభ్యుడైన భగవతి శరన్ మూత్ర భార్య కావడంతో హెచ్ ఎస్ ఆర్ ఏ లోని ఇతర సభ్యులు ఆమెను బాబి అన్నయ్య భార్యని పిలిచేవారు మరియు భారతీయ విప్లవ వర్గాల్లో ఆమె దుర్గా భావిగా ప్రసిద్ధి చెందినారు పుట్టింది, 7 అక్టోబర్ 1907 షాజాద్పూర్ అలహాబాద్ యునైటెడ్ ప్రావెన్సెస్ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం షాజద్పూర్ కౌశంబి ఉత్తరప్రదేశ్ భారతదేశం మరణము 15 అక్టోబర్ 1999 వయసు 92 సంవత్సరములు మరణ స్థలము ఫజియాబాద్ ఉత్తరప్రదేశ్ భారతదేశం ఇతర పేర్లు దుర్గా భావి వృత్తి విప్లవకారిణి సంస్థలు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం అసోసియేషన్ నౌ జవాన్ భారత్ సభ ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం జీవిత భాగస్వామి భగవతి చరణ్ ఓప్రా సంతానం ఒక్కరు జీవితం దేవి అలహాబాద్ లో జన్మించి ఆమెకు 11 ఏళ్ల వయసులో భగవతి ఇచ్చారని వివాహం జరిగింది ఆమె నవ జవాన్ భారత్ సభలో చురుకైన సభ్యురాలు 16 నవంబర్ 1926 లో లాహోర్లో కర్తార్ సింగ్ సభ అమరత్వం యొక్క 11వ వార్షికోత్సవాన్ని సభ పాటించాలని నిర్ణయించినప్పుడు దేవి ప్రముఖ ?యాతలోకి వచ్చారు జేమ్స్ స్కాట్ ఆదేశాల మేరకు నాటిచ్చారు సమయంలో లాల గజపతిరాయ్ ను చంపిన లాహోర్లోని బ్రిటిష్ పోలీస్ అధికారి జాన్ పి సౌండర్స్ హత్య తర్వాత భగత్ సింగ్ మరియు శివరాం రాజగురు తప్పించుకోవడానికి దేవి కీలకపాత్ర పోషించిన 63 రోజులు జైలు నిరాహార దీక్షలు దాస్ మరణించిన తర్వాత ఆమె లాహోర్ నుండి కలకత్తా వరకు అతని అంత్యక్రియలు ఊరేగింపునకు నాయకత్వం వహించింది దారి పొడవునా భారీ సంఖ్యలో ప్రజలు అంత్యక్రియలో ఊరేగింపులో పాల్గొన్నారు విప్లవాత్మక కార్యకలాపాలు 1929 అసెంబ్లీ బాంబు దాడి ఘటనకు సంబంధించి భగత్ సింగ్ లుంగిపోయిన తర్వాత దేవి లార్డ్ వేలిని హత్య చేయడానికి ప్రయత్నించింది అతను తప్పించుకున్నాడు కానీ అతని సహచరులలో కొందరు గాయపడ్డారు ఆమె పోలీసులకు పట్టుబడి మూడు సంవత్సరాలు జైలులో ఉంది విచారణలో ఉన్న సింగ్ మరియు అతని సహజరులు రక్షించడానికి ఆమె రూపాయలు 3000 విలువైన తన ఆభరణాలను కూడా అమ్మింది దేవి తన భర్తతో కలిసి ఢిల్లీలోని కుతుబ్ రోడ్లో హిమాలయన్ టాయిలెట్స్ అని బాంబుల కర్మాగారాన్ని బాంబులు తయారు చేసే అసలు ఉద్దేశాన్ని దాచిపెట్టడానికి ఒక కపట నాటకం నడపడంతో హెచ్ ఎస్ ఆర్ ఏ సభ్యుడైన విమల్ ప్రసాద్ జైన్ కు సహాయం చేసింది ఈ కర్మాగారంలో వారు పత్రిక యాసిడ్ నైట్రోగ్లియం మరియు పోలిమినేట్ ఆఫ్ మెర్క్యూరీలను నిర్వహించినారు జాన్ పీస్ అండర్సన్ చంపిన రెండు రోజుల తర్వాత 19 డిసెంబర్ 1928 లో సుక్కు దేవదాపర్ సహాయం కోసం దేవుని పిలిచాడు దానికి ఆమె అంగీకరించింది మరుసటి రోజు ఉదయాన్నే లాహోర్ నుండి బటిండా మీదుగా హౌరా కలకత్తా వెళ్లే రైలును పట్టుకోవాలని వారు నిర్ణయించుకున్నారు ఆమె సింగ్ భార్యగా నటిస్తూ తన కొడుకు సచిన్ను అతని ఒడిలో కూర్చోబెట్టుకుంది శివరాం రాజ్ గురు వారి సేవకుడిగా సామాను మోసాడు గుర్తుపట్టకుండా ఉండడానికి సింగ్ ముందు రోజు తన గడ్డం గీసుకుని జుట్టును పొట్టిగా కత్తిరించుకుని ప్రత్యాత దుస్తులు ధరించిన 28 డిసెంబర్ 19 రాత్రి సింగ్ మరియు సుగుదేవ్ ఆమె ఇంటికి వచ్చినప్పుడు కొత్త స్నేహితుడిగా పరిచయం చేశాడు దేవి సింగ్ ను అస్సలు గుర్తుపట్టలేక పోయింది అప్పుడు శుద్ధి దేవికి నిజం చెప్పి సింగ్ బాగా తెలిసినప్పటికీ గడ్డం గీసుకున్న అతని ఈ కొత్త రూపంలో దేవి అతని గుర్తుపట్టలేకపోతే పోలీసులు కూడా అతని కచ్చితంగా గుర్తుపట్టారని ఎందుకంటే వారు గడ్డం ఉన్న సిగ్గు కోసం వెతుకుతూ ఉంటారని చెప్పారు వారు మరుసటి రోజు ఉదయాన్నే ఇంటి నుండి బయలుదేరారు స్టేషన్లో సింగ్ తన గుర్తింపును దాచి కాన్పూర్ కు మూడు టిక్కెట్లు కొన్నాడు దేవికి తనకు రెండు ఫస్ట్ క్లాస్ టికెట్లు రాజు కొరకు ఒక థర్డ్ క్లాస్ టికెట్ ఏదైనా ఊహించని సంఘటనలు ఎదుర్కోవడానికి ఇద్దరు తమతో లోడ్ చేసిన రివాల్వర్లను ఉంచుకున్నారు వారు పోలీసులకు అనుమానం రాకుండా జాగ్రత్త పడి రైల్వే కారు కాన్పూర్లో ఎందుకంటే హౌరా రైల్వే స్టేషన్ లోని సిఐడి సాధారణంగా లాహోర్ నుంచి వచ్చే డైరెక్ట్ రైల్లోని ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది లక్నోలో రాజకురు విడిగా బెనారస్ బయలుదేరారు సింగ్ దేవి మరియు శిశువు హౌరాకు వెళ్లారు దేవి కొన్ని రోజుల తర్వాత తన బిడ్డతో నాహార్ కు తిరిగి వచ్చింది

Durgavati Devi



Born 7 October 1907

తరువాత జీవితం ఇతర స్వాతంత్ర సమరయోధుల వలే కాకుండా భారత స్వాతంత్రం తరువాత దేవి ఘజియాబాద్ లో నిశ్శబ్ద అజ్ఞాతంలో మరియు బహిష్కరణలో ఉన్న ఒక సాధారణ పౌరురాలిగా జీవించడం ప్రారంభించినారు ఆమె తరువాత లక్నోలో పేద పిల్లల కోసం ఒక పాఠశాలను ప్రారంభించారు అక్టోబర్ 15న 92 సంవత్సరాల వయసులో ఘజియాబాద్ లో మరణించినారు జనాదరణ పొందిన సంస్కృతిలో రాకేష్ ఓం ప్రకాష్ మహిళా యొక్క 2006 చిత్రం రంగ్ దే బసంతిలో ఆమె పాత్రకు సంబంధించిన ఒక చిన్న ప్రస్తావన కనిపించింది అందులో సోహ అలీ ఖాన్ ఆమె పాత్రను పోషించారు 2014లో వచ్చిన ఇండియన్ ఎపిక్ టీవీ అంతా నజీ టెలివిజన్ సిరీస్ అదృశ్య యొక్క ఏడవ ఎపిసోడ్ దేవి గురించి నది 2022లో డిడి నేషనల్ ప్రారంభమైన చారిత్రక టెలివిజన్ ధారవాహిని స్వరాజ్ యొక్క 64వ ఎపిసోడ్ లో దేవి మరియు భర్త గురించి వచ్చినది ఈరోజు దుర్గావతి దేవి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో అమీకరణాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## సిఎంసి నిధులతో 20 లక్షల రూపాయల సీసీ రోడ్ల పనులు ప్రారంభం సాయి నగర్ ఆలయ పరిధిలో.

**మహాను న్యూస్ అక్టోబర్ 15 విలేకరి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ 276 వ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఆలయ ప్రాంతంలో సీఎం సి నిధులతో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి అయిన సి సి రోడ్డును కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కాలనీ అభివృద్ధిలో భాగంగా సిఎంసి నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతూ ప్రజల మెరుగైన రహదారి సౌకర్యాలను కల్పించేందుకు చేస్తున్నారు ఈ సందర్భంగా హనుమంతన్న మాట్లాడుతూ సిఎంసి నిధులతో కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు తాతారెడ్డి మాజీ కార్పొరేటర్ చెట్ల దివాకర్ 277 వా డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ గజ్జలకాంతం కూతురు నిర్మల ప్రవీణ్ మల్లికార్జున వీరబాబు సురేందర్ యాదవ్ పల్లి ఆంజనేయులు మురళి తదితరులు పాల్గొన్నారు.



## వాసవి కాలనీలో సీఎం సి నిధులతో అభివృద్ధి పనులు శ్రీకారం.

**మహాను న్యూస్ అక్టోబర్ 15 మేడ్చల్ విలేకరి రవీందర్ గౌడ్.**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రగతి నగర్ 276 డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో సీఎం సి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రెడ్డి పాల్గొన్నారు కాలనీ అభివృద్ధిలో భాగంగా సిఎంసి నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ పలు అభివృద్ధి పనులు చేపట్టారు ఈ సందర్భంగా సిఎంసి నిధులనుంచి 17 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తయిన సిసి రోడ్లను ప్రారంభించినారు అలాగే 13 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అదేవిధంగా మూడు లక్షల ఇంకుడు గుంత లాకు సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు తాతారెడ్డి 277 డివిజన్ అధ్యక్షుడు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి అసోసియేషన్ సభ్యులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యవర్గము అసోసియేషన్ సభ్యులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గాదేవి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా 13 సంవత్సరంగా బోనాల జాతర

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

తేదీ :15-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లొల్లా లక్ష్మణ్. నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండలంలో 13వ సంవత్సరాలుగా తాము ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ శ్రీ దుర్గా దేవిని కొలుస్తూ నవరాత్రులు. ఈరోజు అమ్మవారిని మొదటిరోజు పాలతో అభిషేకం చేస్తూ. రెండవ రోజు గాయత్రి మంత్రాలతో. మూడవరోజు అన్నపూర్ణ మాతతో. నాలుగవ రోజు చెండి. ఐదవ రోజు లలిత దేవి మాతతో జరుపుకొని. ఇలా తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో దేవుని ఆరాధిస్తూ ఇలా తొమ్మిది రోజులు జరుపుకొని దసరా రోజు కొన్ని ఊళ్ళల్లో దసరా రోజు నిమగ్నం చేస్తారు కానీ నర్సాపూర్ జి లో దసరా రోజు శ్రీ దుర్గా దేవి మాత రోజున మన ఊర్లోనే ఉండాలని తెల్లారి నిమగ్నం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంలో, యుగంధర్ శర్మ పురోహితులు. కందగిరి మహేందర్. తోకల మహేష్. అడ్వాల సుధాకర్. పర్స మహేష్. సాయి చరణ్ సింగ్. ప్రశాంత్. తదితరులు పాల్గొంటారు మరియు సమితి సభ్యులు అందరూ కలిసికట్టుగా ఊరంతా తిరుగుతూ శోభాయాత్రను తమ నాట్యాలతో శ్రీ దుర్గా దేవి మాతను తరలిస్తారు తర్వాత నిమగ్నం జరుగుతుంది



## భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు.

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :** 15-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లొల్లా లక్ష్మణ్.భారత మాజీ రాష్ట్రపతి, భారత క్షిపణి పితామహుడు, మహోన్నత శాస్త్రవేత్త, యువతకు స్ఫూర్తిప్రదాత భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు... దేశ రక్షణ రంగానికి విశేష సేవలందించి, తన జ్ఞానం, నిరాడంబరత, దేశభక్తితో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తిగా నిలిచిన డా. కలాం గారి ఆశయాలు, ఆదర్శాలు భావితరాలకు మార్గదర్శకాలని ఈ సందర్భంగా స్మరించుకుందాం.. జాతి గర్వించదగ్గ మహనీయుడు.. యువతకు నిరంతర స్ఫూర్తిప్రదాత.. డా. ఏపీజే అబ్దుల్ కలాం గారు!




## పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పసుమాముల గ్రామం చౌడేశ్వరి దేవాలయంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కర్నాటి



ఈరోజు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల గ్రామంలో చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కర్నాటి మనోహర్ మరియు ఈ కార్యక్రమం అధ్యక్షులు బలపరి పుల్లయ్య గారి ఆధ్వర్యంలో చేరిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు పుల్లయ్య గారు మా అందరికీ ఎంతో ఆప్యాయతతో ఆనందంతో ఎంతో మర్యాదగా వారి ఫంక్షన్ హాల్ లో మా అందరికీ రుచికరమైన భోజనాలు వడ్డించి అందరికీ కడుపునిండా భోజనం వడ్డించి వండించి పెట్టిన బలపరి పుల్లయ్య గారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు ఈ యొక్క కార్యక్రమం ఇంత దిగ్విజయంగా జరిపిన నేత కార్మికులు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతంగా జరిపినందుకు సంతోషిస్తున్నాను మరి ఈ యొక్క కార్యక్రమంలో చాలామంది పెద్దలు పాల్గొని వారి వారి అభిప్రాయాలను పాలుపంచుకోవడం జరిగింది ఈ యొక్క కోర్ కమిటీ సమావేశంలో చర్చించడం జరిగింది మరియు తదుపరి కార్యచరణ పెద్దలందరూ కూర్చుని తీర్మానం చేయడం జరిగింది మరియు ప్రస్తుతం మన చేనేత కార్మికులు మన నేత కార్మికులు చాలా దీనస్థితిలో ఉన్నారని చెప్పడానికి అక్కడ వచ్చిన వక్తలు వారి ప్రసంగంలో తెలియపరచడం జరిగింది ప్రస్తుతం మన చేనేత వ్యవస్థలు పూర్తిగా భ్రష్టు పట్టినవి మనము మగ్గంపై నేసిన నేతకు గిట్టుబాటు ధర రాక నేత కార్మికులు అప్పుల పాలై కన్నబిడ్డలకు పెళ్లిలు చేయలేని స్థితిలో ఉన్నారని చెప్పడానికి చాలా బాధిస్తున్నాను మరియు ప్రస్తుతం మన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు మా ప్రాంత వాసి నాకు సుపరిచితుడు నల్లమల్ల పులిబిడ్డ నిన్ను మరువదు మా పద్మశాలి బిడ్డ అనే నినాదంతో అక్కడ వచ్చిన మేమందరం కూడా ముక్తకంఠంతో ఆ సమావేశంలో చర్చించుకోవడం జరిగింది ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు మన పద్మశాలి సమాజం పట్ల మన నేత కార్మికుల సమాజం పట్ల మన చేనేత కార్మికుల సమాజం పట్ల వారు చాలా శ్రద్ధ చూపిస్తున్నారు ఎందుకు అనగా సిద్దిపేటలో నిర్వహించిన బహిరంగ సభలో వారి యొక్క ప్రసంగంలో మన పద్మశాలి సమాజానికి గవర్నర్ కోటాలో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని పద్మశాలి సమాజానికి అందులో ముఖ్యంగా స్వర్గీయులు ఆచార్య తెలంగాణ జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ గారి కుటుంబంలో ఒకరికి ఇస్తానని వారు ఆ సమావేశ ప్రసంగంలో తెలియపరిచినారు మరియు ప్రస్తుతం తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు మన పద్మశాలి సమాజానికి సముచిత న్యాయం కల్పించి మూడు జిల్లాలకు డిసిసి అధ్యక్షులుగా నామినేటెడ్ పదవులు ఇచ్చి మన సామాజిక వర్గానికి సముచిత న్యాయం కల్పించినందుకు మరియు రెండు కార్పొరేషన్ చైర్మన్లు మన పద్మశాలి సమాజానికి మన నేత సమాజానికి మన చేనేత సమాజానికి ఇచ్చినందుకు మరొక్కసారి యువ ముఖ్యమంత్రివర్యులకు మా పద్మశాలి సమాజం తరపున మా నేత సమాజం తరపున మా చేనేత సమాజం తరపున అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మీ కర్నాటి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పెద్దలు పద్మశాలి సమాజం తరపున నేత సమాజం తరపున చేనేత సమాజం తరపున పాల్గొన్న తదితరులు వారి యొక్క వివరాలు ఇందులో పొందుపరుస్తా ఉన్నాను 1. కర్నాటి మనోహర్ మహేశ్వరం 2. బలబర్తి పుల్లయ్య 3. జి ఆదినారాయణ 4. అబ్బూరి వెంకటస్వామి 5. రాపోలు జగన్ 6. పి రామచంద్రరావు 7. పాసి కంటి లక్ష్మీనారాయణ 8. చోళ రాజేశ్వరరావు 9. నీల కంటి సుభాష్ 10. నామాల శ్రీనివాస్ 11. భాషా బత్తిని రాజేష్ 12. నక్క కాశీనాథ్ నేత 13. బి విజయరావు 14. మల్లికార్జున్ రావు 15. చెరుకు స్వామి 16. చంద్రశేఖర రావు 17. శ్రీహరి రావు 18. వనం శాంతి కుమార్ 19. ఆర్ లక్ష్మణ్ 20. మోషం నరేష్. తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని చాలా విజయవంతంగా నిర్వహించినటువంటి పెద్దలు బలపరి పుల్లయ్య గారికి మరియు ఆదినారాయణ గారికి అభినందనలు తెలుపుతూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు

## దుర్గామాతను దర్శించుకున్న జడ్జి సంతోష్ గౌడ్

### బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మహాన్ న్యూస్, దుబ్బాక, అక్టోబర్ 15:** పెద్దగుండవెల్లి: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బజరంగ్‌దళ్ పెద్దగుండవెల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 19వ వార్షికోత్సవం సందర్భంగా జడ్జి సంతోష్ గౌడ్ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్‌దళ్ పెద్దగుండవెల్లి శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అన్నదాన కార్యక్రమం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తూ, భక్తి భావాన్ని చాటేలా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

## 5 వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి రూపంలో ఘనంగా పూజలందుకున్న దుర్గామాత.



**మహాన్ న్యూస్ తెలుగు** దినపత్రిక. తేది:15-10 -2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చుల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంతో పాటు, పాంగ్ర, గొడిసెర, చొండి గ్రామాలలో ఈరోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి రూపంలో ఘనంగా పూజలందుకున్న దుర్గామాత. ముందుగా భక్తులు అమ్మవారి యొక్క మండపాలను వివిధ రూపాలలో సర్వాంగ సుందరంగా అలంకరించి, భక్తి శ్రద్ధలతో, నియమ నిబంధనలు పాటిస్తూ ప్రత్యేక పూజారుల మధ్య ధూపదీప నైవేద్యాలతో పూజించారు . ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ,కోరిన కోర్కెలు తీర్చాలని , వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామాలలో రైతులకు వ్యవసాయ పంటలు బాగా పండాలని రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వాసులు, పిల్లలు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## మీరందరూ దయచేసి ఈ సందేశాన్ని చదివి, మీ స్నేహితులు, గ్రూపులు, పరిచయస్తులు మరియు బంధువులతో పంచుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరూ కనీసం 1,000 మందికి ఇది చేరేలా లక్ష్యంగా పెట్టుకోవాలి.



మీ ప్రయత్నం యొక్క డొమినో ప్రభావం వల్ల, ఈ సందేశం ఒక వారంలో 100 మిలియన్ల మందికి మరియు మూడు వారాల్లో ఒక బిలియన్ మందికి చేరవచ్చు. ? అమెరికా, భారతదేశం విఫలం కావాలని కోరుకుంటుంది. ? కెనడా/ఖలిస్తానీలు భారతదేశం విఫలం కావాలని కోరుకుంటున్నారు.? యూరప్, భారతదేశం విఫలం కావాలని కోరుకుంటుంది. ? బ్రిటన్ మరియు టర్కీ వంటి దేశాలు కూడా భారతదేశం విఫలం కావాలని కోరుకుంటున్నాయి. ? పాకిస్తాన్, బీజేపీ ఓడిపోవాలనిోరుకుంటుంది. ? చైనా, బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటుంది. ? ఆయుధ మాఫియా, బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటుంది.? ఫార్మాస్యూటికల్ మాఫియా, బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటుంది. ? కఠిన ఇస్లామిక్ సంస్థలు, బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నాయి. ? దేశద్రోహులు, బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు. ? మిషనరీలు, బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు. ? వామపక్షవాదులు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నారు. ? కొన్ని ముస్లిం సంస్థలు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నాయి. రక్షణ ఉత్పత్తి, ఆయుధ రంగాలలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, విదేశీ శక్తులు బలహీనమైన భారతదేశాన్ని చూడాలని కోరుకుంటున్నాయి. భారతదేశం స్వయం సమృద్ధిగల రక్షణ శక్తిగా మారడాన్ని వారు కోరుకోవడం లేదు. వారు తమ ప్రభావం లేదా నియంత్రణలో ఉండే కేంద్ర ప్రభుత్వాన్ని ఆశిస్తున్నారు. భారతీయ ప్రతిపక్షాలు బీజేపీ ఓడిపోవాలని కోరుకుంటున్నాయి, ఎందుకంటే వారి దృష్టిలో బీజేపీ ఈ క్రింది రంగాలలో విజయం సాధించింది: ? రామమందిర నిర్మాణం ? జూూా/చీ=జ అమలు ? నూతన విద్యా విధానం ? ఆర్టికల్ 370 రద్దు ? రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం ? స్వచ్ఛంద సంస్థల (చీ+ూం) నియంత్రణ ? నక్సలిజం అణచివేత ? మిషనరీ కార్యకలాపాల నియంత్రణ ? గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన ఉచిత దుపాయాలు/ప్రత్యేక హక్కులను నిలిపివేయడం ? నకిలీ పాన్ (ూూచీ) మరియు ఆధార్ కార్డుల ద్వారా రాజకీయ నాయకులు/అధికారులకు నిధుల మళ్లింపును అరికట్టడం ? ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ? కోవిడ్-19 టీకా కార్యక్రమం ? కాశీ కారిడార్ ? అంతరిక్ష రంగంలో విజయాలు ? వలసవాద చిహ్నాల తొలగింపు ? మౌలిక సదుపాయాల అభివృద్ధి ? ××ల సంఖ్య పెంపు ?ూ××మీల సంఖ్య పెంపు ? మంత్రివర్గ స్థాయిలో అవినీతి లేకపోవడం? +ూ ? పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) ? బాంబు పేలుళ్లు లేకపోవడం? కాశ్మీర్‌లో శాంతి ? మొబైల్ తయారీలో రెండవ స్థానం ? రైల్వేల 100% విద్యుదీకరణ ? రైల్వే క్రాసింగ్‌ల తొలగింపు ? వందే భారత్ రైలు ? ఒక్క బుల్లెట్ కూడా కాల్చకుండా పాకిస్థాన్‌ను దెబ్బతీయడం ? చైనాను కట్టడి చేయడం ? ప్రతి ఇంటికీ తాగునీరు అందించడం ? ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య బీమా ? వృద్ధులకు చార్ ధామ్ యాత్ర మరియు...? దేశాన్ని బీజేపీ ఎప్పటికీ అమ్మేయదు. ? బీజేపీ చైనాతో ఎటువంటి రహస్య ఒప్పందాలు చేసుకోదు. ? బీజేపీ పాకిస్థాన్ పట్ల మృదువైతే వైఖరిని అవలంబించదు. బీజేపీకి మరోసారి విజయాన్ని అందించే లక్ష్యాన్ని సాధించడానికి మనమందరం ఏకమవుదాం: 2024 -- బీజేపీ 2029 -- కేవలం బీజేపీయే 2034 -- బీజేపీ మరియు ఆ తర్వాత కూడా... మీ చుట్టూ ఉన్న కనీసం 11 మందికి బీజేపీ గురించి చెప్పండి మరియు ఆ పార్టీకి మద్దతు ఇచ్చేలా వారిని ప్రోత్సహించండి. అప్పుడు--- మన పిల్లల భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది. ఎనం మెరుగైన జీవితాన్ని గడపవచ్చు. రాబోయే తరానికి సురక్షితమైన సమాజం, భద్రమైన జీవితం మరియు ఉజ్వల భవిష్యత్తును బహుమతిగా ఇవ్వవచ్చు. దయచేసి ఈ సందేశాన్ని అర్థం చేసుకోండి మరియు 11 వేర్వేరు గ్రూపులలో దీనిని షేర్ చేయండి. దీనిని మీ స్నేహితులలో 11 మందికి పంపండి మరియు దీని ప్రాముఖ్యతను వారికి వివరించండి. ధన్యవాదాలు. జై మాతా భారత్ ???? దీనిని ప్రతి ఒక్కరూ తప్పక చదవాలి... ఇది కాస్త పెద్దదిగా ఉన్నప్పటికీ... ?? ?? నా దేశం ఒక హిందూ దేశం.

## నిర్మల్‌లో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 15-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. నిర్మల్‌లో భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సోషల్ మీడియా ఐటీ సెల్ జిల్లా నాయకుడు రిజ్వాన్ ఖాన్ పాల్గొని కలాం సేవలను స్మరించుకున్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, విద్యా రంగంలో రాణిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బాసర మూల నక్షత్రం వేడుకలకు 200 మంది పోలీసులతో పటిష్ట భద్రత

-- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :15-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో రేపు జరగనున్న మూల నక్షత్రం మహా అక్షరాభ్యాస కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల భద్రత దృష్ట్యా జిల్లా పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ఆధ్వర్యంలో బాసరలోని ఎం.కె. కన్వెన్షన్ హాల్‌లో బందోబస్తు విధులకు హాజరైన సుమారు 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి విధుల నిర్వహణపై బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, గోదావరి నది స్నాన ఘట్టాల వద్ద భద్రత, నది ప్రవాహ ఉధృతి పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు పోలీస్ శాఖ సూచనలు:
- పోలీసు అధికారులు, సిబ్బంది ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాలి.
- ఆలయ పరిసరాల్లో క్రమశిక్షణ పాటిస్తూ, తోపులాటకు దూరంగా ఉండాలి.
- గోదావరి నది స్నాన ఘట్టాల వద్ద అప్రమత్తంగా ఉండాలి. నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లకూడదు. - చిన్నారులను ఎల్లప్పుడూ తమ వెంటనే ఉంచుకోవాలి. పిల్లలు తప్పిపోతే వెంటనే సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలి.
- వాహనాలను సూచించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదు. - అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. - అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని పోలీసు సిబ్బంది సహాయం తీసుకోవాలి. మూల నక్షత్రం మహా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టింది. భక్తులు పోలీసులకు సహకరించి, సురక్షితంగా అమ్మవారిని దర్శించుకొని తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీ ఎస్ తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక లక్ష పదివేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద చోరువాతో అందజేత.



**మహాను న్యూస్ అక్టోబర్ 15 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన జి ఎల్లయ్య వయసు 53 కు-- చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారి చోరువతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూపాయలను సీనియర్ నాయకులు వీరారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయము ఎంతో ఉపయోగకరమని అన్నారు ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి మెరుగైన వైద్యం పొందే అందుకు సహకారము ఇవ్వడం ప్రజాసేవలో భాగమని పేర్కొన్నారు పేద ప్రజల కు వైద్య సదుపాయం అందేలా చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే కేపీ వివాహనందుకు కృతజ్ఞతలు తెలిపారు బాధితులు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి సంపత్ మాధవరెడ్డి కానీ ఇంత సిద్ధిరాములు సమ్మయ్య నేత కాని నాగేష్ ఆటబురం, గణేష్ జయం చారి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎంపీటీసీ రవి

గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు



**మహాన్ న్యూస్,దుబ్బాక,అక్టోబరు 15:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ ఎంపీటీసీ రవి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరిపై దుర్గామాత కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. గ్రామం అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పరికి ఆనంద్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఐదవ రోజు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 15-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్.** నిర్మల్ పట్టణంలోని నందిగుండం మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వీరితో పాటు ముడుసు సత్యనారాయణ డీసీసీ అధికార ప్రతినిధి, మేడారం ప్రదీప్ కోఆప్షన్ మెంబర్, పాకాల రాంచేందర్ పాకాల ఫౌండేషన్ చైర్మన్, లక్కడి జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్, మల్లేష్ నిర్మల్ మండల్ అధ్యక్షుడు, కొప్పుల శ్రీధర్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, రవి కిరణ్, వినయ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## 3 వ రోజు నిర్మల్ జిల్లా ఎన్.హెచ్. ఎం.ల నిరవధిక సమ్మె. నిర్మల్ జిల్లా కలెక్టర్.




గత మూడు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఎన్.హెచ్.ఎమ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె 3 వ రోజుకు చేరుకుంది.గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్న ద్యోగులందరిని క్రమబద్ధీకరణ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం ఉండదని సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం ప్రతి ఉద్యోగికి క్యాడర్ ఫిక్సేషన్ చేసి 100 శాతం గ్రాస్ శాలరీ. చెల్లించాలని, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి స్టేట్ సోసైటీ లోనే కొన సాగించాలని, ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రం లోని ఉద్యోగులకు 5 శాతం ఇంక్రిమెంట్,8 శాతం రాయల్టీ బోనస్ ఇవ్వాలని, మహిళా సిబ్బందికి క్యాడర్ తో సంబంధం లేకుండా 180 రోజులు ప్రసూతి సెలవు మంజూరు చేయాలని , ఉద్యోగి మరణించినచో 20 లక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని, ఉద్యోగికి ఈ .హెచ్. ఎస్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతో పాటు వివిధ రకాల డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పటాన్చెరులో 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభ కార్యక్రమంలో శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు.




**అక్టోబర్ 15 ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** పటాన్చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మైత్రి మైదానంలో నిర్వహిస్తున్న 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలబాలికల రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు భాగం కావాలి.. పటాన్చెరు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు కేంద్రంగా ఎదగాలి అనే లక్ష్యంతో క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, తన సొంత నిధులతోనూ ఎమ్మెల్యే గారు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ రెజ్లర్లు, స్థానిక ప్రముఖులు, క్రీడా నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులందరికీ మాద్రి పృథ్వీరాజ్ గారు శుభాకాంక్షలు తెలిపారు.

# దేశంలో 4 కొత్త రైళ్లు, 3 పొడిగింపులు.. 12 కొత్త హాల్టులు



దేశవ్యాప్తంగా రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. కనెక్టివిటీని మెరుగుపరిచే లక్ష్యంతో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా 4 కొత్త రైలు సర్వీసులను ప్రారంభించేందుకు, ఇప్పటికే నడుస్తున్న 3 రైళ్లను పొడిగించేందుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. వీటితో పాటు, ప్రయాణికుల రద్దీ, డిమాండ్ ఆధారంగా 12 ముఖ్యమైన రైళ్లకు కొత్తగా హాల్టింగ్ స్టేషన్లను కేటాయించింది. ఈ మార్పులకు సంబంధించిన రైళ్ల ప్రారంభ తేదీలు, పొడిగింపు తేదీలను సంబంధిత రైల్వే జోన్లు త్వరలో వేర్వేరు నోటిఫికేషన్ల ద్వారా వెల్లడిస్తాయని అధికారులు తెలిపారు.

**కొత్తగా ఆమోదం పొందిన రైళ్లు:**

1. రాయ్‌పూర్ -- రౌఘాట్ మెమూ (68768/68769): ఈ రైలు శనివారం మినహా వారానికి 6 రోజులు నడుస్తుంది.
రౌఘాట్ నుంచి ఉదయం 6:30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 1:05 గంటలకు రాయ్‌పూర్ చేరుకుంటుంది.
రాయ్‌పూర్ నుంచి మధ్యాహ్నం 1:20 గంటలకు బయలుదేరి రాత్రి 7:00 గంటలకు రౌఘాట్ వెళుతుంది.

2. హరిద్వార్ -- వెరావల్ ఏసీ ఎక్స్‌ప్రెస్ (14326/14325): ఇది వారానికి రెండుసార్లు నడిచే సర్వీస్.
ఈ రైలు హరిద్వార్ నుంచి బుధ, ఆదివారాల్లో; వెరావల్ నుంచి గురు, సోమవారాల్లో నడుస్తుంది.
హాల్టులు: రూర్కీ, ముజఫర్‌నగర్, మీరట్ సిటీ, ఘజియాబాద్, ఢిల్లీ, రేవారి, జైపూర్, అజ్మీర్, అబూ రోడ్, పాలన్‌పూర్, రాజ్‌కోట్, జునాగఢ్ వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతుంది.

3. హరిద్వార్ -- ఓఖా ఏసీ ఎక్స్‌ప్రెస్ (14328/14327): ఇది వారానికి ఒకసారి నడిచే సర్వీస్.
హరిద్వార్ నుంచి శుక్రవారం, ఓఖా నుంచి శనివారం బయలుదేరుతుంది.
హాల్టులు: రూర్కీ, మీరట్ సిటీ, ఢిల్లీ, జైపూర్, అజ్మీర్, అబూ రోడ్, రాజ్‌కోట్, జామ్‌నగర్, ద్వారకలలో ఆగుతుంది.

4. బీర్ -- ఇటార్సీ ప్యాసింజర్ (51689/51690): వారానికి ఒకసారి నడుస్తుంది.
బీర్ నుంచి శనివారం, ఇటార్సీ నుంచి ఆదివారం అందుబాటులో ఉంటుంది.

పొడిగించిన సర్వీసులు:

1. బాంద్రా (౬) -- ఢిల్లీ సరాయ్ రోహిల్లా గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ (12216/12215): ఈ రైలును హరిద్వార్ వరకు పొడిగించారు. పొడిగింపు మార్గంలో ఢిల్లీ, ఘజియాబాద్, మీరట్ సిటీ, ముజఫర్‌నగర్, రూర్కీలలో అదనపు స్టాపులు ఉంటాయి.

2. గోండియా -- వాడ్సా మెమూ (68806): ఈ రైలును అర్మోరి వరకు పొడిగించారు.

3. వాడ్సా -- చందా ఫోర్ట్ మెమూ (68808): ఈ రైలును కూడా అర్మోరి వరకు పొడిగించారు.

**కొత్తగా కేటాయించిన హాల్టులు:**

కింది 12 రైళ్లకు కొత్తగా హాల్టింగ్ సౌకర్యం కల్పించారు.
వల్సాడ్--వడనగర్ ఎక్స్‌ప్రెస్ (20959/20960): అంకలేశ్వర్
హతియా--హౌరా క్రియ యోగా ఎక్స్‌ప్రెస్ (18616): చకులియా
సహర్సా--అమృత్‌సర్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ (12203/12204): పానిపట్
హైదరాబాద్--రక్సాల్ ఎక్స్‌ప్రెస్ (17005/17006): రిగా
దర్భంగా--గోమతి నగర్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ (15561/15562): రిగా
తిరుపతి--రక్సాల్ ఎక్స్‌ప్రెస్ (17433/17434): బైరగ్నియా
లౌకహా బజార్--ఆనంద్ విహార్ టెర్మినల్ స్పెషల్ (04013/04014): ఘోరసహన్
బాంద్రా (౬)--జైపూర్ ఎక్స్‌ప్రెస్ (22933/22934): నవ్‌సారి
అలప్పుజ--కన్నూర్ ఎక్స్‌ప్రెస్ (16307): వల్లిక్కున్ను
ఖు= బెంగళూరు--ఎర్నాకుళం జంక్షన్ ఎక్స్‌ప్రెస్ (16377/16378): ఒట్టపాలెం
లోకమాన్య తిలక్ టెర్మినస్--పాట్లీపుత్ర ఎక్స్‌ప్రెస్ (12141/12142): గహ్మర్
సీల్దా--రాంపూర్‌హట్ ఎక్స్‌ప్రెస్ (13187/13188): బారక్‌పూర్

ఈ కొత్త సర్వీసులు, పొడిగింపులు, అదనపు హాల్టుల వల్ల పలు ప్రాంతాల మధ్య ప్రయాణ సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుందని, ప్రయాణికుల సమయం ఆదా అవుతుందని రైల్వే శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

# మనం చేసి చూపిద్దాం



భారతదేశం అనతికాలంలోనే అంతర్జాతీయ క్రీడారంగంలో తిరుగులేని శక్తిగా (గ్లోబల్ స్పోర్టింగ్ పవర్‌హౌస్) ఆవిర్భవించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆసియా క్రీడలు-2026లో అద్భుత ప్రతిభ కనబరిచి దేశ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపజేసిన భారత క్రీడాకారులతో గురువారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా "మనం చేసి చూపిద్దాం" అనే కొత్త నినాదంతో వారిలో స్ఫూర్తిని నింపారు. దేశంలో క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, అథ్లెట్లకు అన్ని విధాలా అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

పతక విజేతలతో భేటీ కావడం అద్భుతమైన సందర్భమని అభివర్ణించిన ప్రధాని, క్రీడాకారుల అంకితభావాన్ని, వారు సాధించిన విజయాలను కొనియాడారు. "మీరు 140 కోట్ల మంది భారతీయుల గౌరవాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లారు. త్రివర్ణ పతాక వైభవాన్ని చాటిచెప్పడమే మీరు సాధించిన అతిపెద్ద విజయం. లక్ష్యం పట్ల ఉన్న అభిరుచి విజయంగా రూపాంతరం చెందినప్పుడు, పతకాలతో పాటు ఆ క్రీడాకారుల ముఖాల్లో కనిపించే వర్చస్సు మీ అందరిలోనూ ప్రతిబింబిస్తోంది" అని మోదీ ప్రశంసించారు. ఈ ఘనత కేవలం క్రీడాకారులదే కాదని, దీని వెనుక కోచ్‌లు, సహాయక సిబ్బంది, కుటుంబ సభ్యులతో పాటు కోట్లాది మంది భారతీయుల ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇదే తరుణంలో, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

**చారిత్రక విజయాలపై ప్రశంసలు**

ఈసారి ఆసియా క్రీడలు భారత్‌కు ఎన్నో మైలురాళ్లను మిగిల్చాయని ప్రధాని గుర్తుచేశారు. సుదీర్ఘమైన 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ మహిళల హాకీ జట్టు స్వర్ణం కైవసం చేసుకోవడాన్ని, అలాగే పురుషుల హాకీ జట్టు కూడా పసిడి పతకంతో మెరవడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్, కబడ్డీ విభాగాల్లో భారత్ 'డబుల్ గోల్డ్స్' సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆర్చరీలో ఐదు స్వర్ణాలు, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్‌లో అథ్లెట్లు కనబరిచిన అద్భుత ప్రదర్శనలను అభినందించారు. అథ్లెటిక్స్‌లో కొత్త రికార్డులు నెలకొల్పడంతో పాటు, 28 ఏళ్ల తర్వాత వెయిట్‌లిఫ్టింగ్‌లో పతకం, 1982 తర్వాత మారథాన్‌లో విజయం వంటి చారిత్రక ఘనతలను ఆయన ప్రస్తావించారు. భారత్ సాధించిన మొత్తం 85 పతకాలలో మహిళా అథ్లెట్లు 11 స్వర్ణాలతో కలిపి మొత్తం 38 పతకాలు సాధించడం నవభారత ఆత్మవిశ్వాసానికి, మహిళా సాధికారతకు నిదర్శనమని ప్రధాని కొనియాడారు. మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్, సాఫ్ట్ టెన్నిస్, సెయిలింగ్ వంటి క్రీడల్లో తొలిసారిగా పతకాలు సాధించడాన్ని ప్రస్తావిస్తూ, గతంలో ప్రాతినిధ్యమే లేని క్రీడల్లోనూ నేడు భారత్ విజయకేతనం ఎగురవేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.

**క్రీడారంగానికి ప్రభుత్వ అండ**

గత దశాబ్ద కాలంగా క్రీడారంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను మోదీ వివరించారు. ఒకప్పుడు దేశంలో క్రీడల పట్ల నెలకొన్న నైరాశ్యాన్ని అధిగమించి, నేడు నూతనోత్తేజంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. 'టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్' (టాప్స్), 'ఖేలో ఇండియా' వంటి పథకాల ద్వారా పారదర్శకమైన, అత్యాధునిక క్రీడా వ్యవస్థను నిర్మిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా క్రీడా సమాఖ్యలను బలోపేతం చేసేందుకు, క్షేత్రస్థాయి కార్యక్రమాల కోసం సుమారు రూ.36 వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. వెయ్యికి పైగా ఖేలో ఇండియా కేంద్రాలు, నూతన స్టేడియంలు, స్విమ్మింగ్ పూల్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రతిభావంతులైన అథ్లెట్లకు 'టాప్స్' కింద నెలకు రూ.50 వేల ఆర్థిక ప్రోత్సాహం అందించడంతో పాటు, విదేశాల్లో శిక్షణ పొందేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ లో రాణించడంతో పాటు 2030 కామన్వెల్త్ గేమ్స్, 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభను వెలికితీయడానికి విస్తృతంగా 'టాలెంట్ హంట్' నిర్వహిస్తామని చెప్పారు. క్రీడాకారులు తమ పాఠశాలలకు, గ్రామాలకు వెళ్లి అక్కడి చిన్నారుల్లో స్ఫూర్తి నింపాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడా స్ఫూర్తి జీవితంలో ఎదురయ్యే ఏ సవాలునైనా ధైర్యంగా ఎదుర్కొనేలా మనిషిని తీర్చిదిద్దుతుందని అభిప్రాయపడ్డారు. "ఆడేవాడే ఎదుగుతాడు" అనే తన సూత్రాన్ని పునరుద్ఘాటిస్తూ, "వికసిత భారత్" లక్ష్య సాధనలో క్రీడారంగం కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని పేర్కొన్నారు.

## ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు



ఎన్నికల అక్రమాల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతించింది. అక్టోబర్ 16 (శుక్రవారం) ఢిల్లీ నడిబొడ్డున ఉన్న కన్నాట్ ప్లేస్ సెంట్రల్ పార్క్‌లో జరగనున్న ఈ ఆందోళనను నిలువరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. నిరసనను చట్టప్రకారం నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు ఇచ్చిన హామీని కోర్టు నమోదు చేసుకుంది. దసరా పండుగ సీజన్‌లో ఈ నిరసన వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని, తద్వారా తీవ్రంగా నష్టపోతామని ఓ వీధి వ్యాపారి హైకోర్టును ఆశ్రయించారు. కన్నాట్ ప్లేస్ నిరసనలకు వేదిక కాదని, ఈ ఆందోళనను నిలిపివేయాలని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. అయితే, సీజేపీ కార్యకలాపాలను నియంత్రించేందుకు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు విన్నవించారు. ఈ వాదనలు విన్న తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే, జస్టిస్ సంజయ్ శర్మలతో కూడిన ధర్మాసనం, నిరసనను నిలిపివేయడానికి నిరాకరించింది. మరోవైపు, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల అక్రమాలపై గళమెత్తుతున్న విద్యార్థులు, యువతను పోలీసులు ఈడ్చిపారేస్తున్నారని ఆరోపించారు. వారికి మద్దతుగా వచ్చిన రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రతిపక్ష నేతలను సైతం నిర్బంధించారని విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని మోదీ వెనకేసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ పిలుపునిచ్చిన ఈ నిరసనలో తాము కూడా పాల్గొంటామని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది. నిరసనకారులు జాతీయ జెండాలతో తరలిరావాలని దీప్కే పిలుపునిచ్చారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు స్పందిస్తూ ఎన్నికల సంఘానికి, కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 12న ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు ప్రాంగణంలో మార్చ్ నిర్వహించడంపై దాఖలైన మరో పిటిషన్‌పైనా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా "న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నిరసన నాటి సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.

## ఐదవ రోజు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 15-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నిర్మల్ పట్టణంలోని నందిగుండం మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

వీరితో పాటు ముడుసు సత్యనారాయణ డీసీసీ అధికార ప్రతినిధి, మేడారం ప్రదీప్ కోఆప్షన్ మెంబర్, పాకాల రాంచేందర్ పాకాల ఫౌండేషన్ చైర్మన్, లక్కడి జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్, మల్లేష్ నిర్మల్ మండల్ అధ్యక్షుడు, కొప్పుల శ్రీధర్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, రవి కిరణ్, వినయ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ సీఐ సస్పెండ్




అవినీతి ఆరోపణలు, సివిల్ వ్యవహారాల్లో తలదూర్చడం వంటి ఆరోపణలపై సీఐ బాలస్వామిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు విచారణలో ఆరోపణలన్నీ వాస్తవాలని నిర్ధారణ కావడంతో సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం గతంలో ఘట్‌కేసర్‌లో పనిచేసిన సీఐ కూడా దసరా పండుగ సమయంలోనే సస్పెండ్ కావడం గమనార్హం

## యువకుడి రక్తదానం

రక్తదాత బీనవేని మహేష్ గ్రామీణ వైద్యులు మోహన్రావుపేట్



**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్** కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామానికి చెందిన ఓ మహిళకు అత్యవసర నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం పడగ జగిత్యాల బ్లడ్ డోనర్స్ ఆర్గనైజర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మోహన్రావుపేట గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు బీనవేణి మహేష్ రక్తదానం చేశారు రక్తదానం చేసిన మహేష్ కు ఫోన్ చేయగానే వెంటనే స్పందించి ఇప్పటివరకు అత్యవసర పరిస్థితుల్లో 7 సార్లు రక్తదానం చేసారు. జగిత్యాల బ్లడ్ డోనర్స్ ఆర్గనైజర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణాలను రక్షించే అత్యంత గొప్ప మరియు పవిత్రమైన సేవ స్వచ్ఛందంగా రక్తదానం చేసే వ్యక్తుల గొప్పతనం మరియు వారి సేవ అని అన్నారు. సమాజంలో ఎవరు చేయలేని ఒక మహా యజ్ఞం ఉందంటే అదే రక్త దానం అన్నారు. రక్తదానం చేసే ప్రతి ఒక్కరు కేవలం రక్తాన్ని ఇవ్వడమే లేదు మరొకరికి పునర్జన్మను ప్రసాదిస్తున్నారన్నారు. నిస్వార్థానికి నిలువెత్తు రూపం: రక్తం ఎవరిది ఎవరికో ఇస్తున్నారో కుల మతాలవారో తెలియకుండానే మానవత్వమే ప్రాతిపదికగా తన నరాలలోని రక్తాన్ని మరొకరికి ప్రాణాలు నిలుపడానికి ధారా రూపంలో ఇచ్చేవారే అసలైన దాత. మరపురాని దైవత్వం: దేవుడు మనకు కంటికి కనిపించడు అంటారు కానీ ఆపదలో ఉన్న ఒక రోగికి రక్తం అందించి ప్రాణాలు కాపాడే రక్తదాత రూపంలో దేవుడే స్వయంగా ప్రత్యక్షమవుతాడు. ప్రతిఫలాన్ని ఆశించకుండా ప్రచారం కోరుకోకుండా నిశ్శబ్దంగా ఒక ప్రాణాన్ని అంచుల నుండి వెనక్కి లాగే భువనయోధుడు రక్తదాత ఈ శరీరంలో ప్రవహించే రక్తం మరొక్కరి సిరాల్లో చిరునవ్వుల ప్రవహించేల చేసే అదృష్టం రక్తదాతకే సొంతం రక్తదానం అనేది కేవలం దానం కాదు అదే జీవితాన్ని పంచే ప్రేమ సమాజంలో ప్రాణాలను నిలబెట్టే ప్రాణదాతల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అని అన్నారు. ఈ సందర్భంగా రోగి కుటుంబ సభ్యులు రక్తదాత మహేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్ సి యు డిపో లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 15-10-2026** సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధిస్తూ, మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే గొప్ప వేడుక అని డిపో మేనేజర్ స్వామి అన్నారు. గురువారం డిపో ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో డిపో మేనేజర్ పాల్గొని పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు., ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. మహిళలకు ఎంతో ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతోందని అన్నారు. మహిళలంతా ఒకచోట చేరి తొమ్మిది రోజులపాటు ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రకృతిని గౌరవిస్తూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, ఈరోజు హెచ్ సి యు డిపోలో మహిళా కండక్టర్లు బతుకమ్మ పండుగను విజయవంతం చేసిన వారి లో హరిత, కవిత వాణి సునీత నిర్మల సుభద్ర సునీత, ఆర్ లక్ష్మి గీతా రాణి భాగ్యలక్ష్మి ప్రమీల సువర్ణ నాగలక్ష్మి రచ్చమ్మ సుగుణ సద్గుణ సుగుణ మేడం తదితరులు విజయవంతం చేసినారు.. మరియు కండక్టర్, డ్రైవర్, అధికారులు, , పాల్గొన్నారు.